# విడవని పట్టుతో...



# నిరంజన్‌దే ఆదిభట్ల

- అలుపెరుగని నాయకుడిగా చెరిగిపోని ముద్ర
- అనుకున్నది సాధించే వరకు విడిచి పెట్టని మర్రి
- చైర్మన్ పీఠం దక్కించుకోవడంతో పొలిటికల్‌గా మరో సక్సెస్
- నిరంజన్ రెడ్డి ది గ్రేట్ అంటున్న అభిమానులు

## సర్పంచ్ నుంచి... మున్సిపల్ చైర్మన్ వరకు...

నిరంజన్‌రెడ్డి గతంలో ఆదిభట్ల సర్పంచ్‌గా ఆ ఊరికి ఎనలేని సేవలందరించారు. ఆదిభట్ల గ్రామానికి రాష్ట్రస్థాయి గుర్తింపురావడంలో ఆయన కృషి ఎంతో ఉంది. ఆ తర్వాత ఇబ్రహీంపట్నం మండలం కప్పపహాడ్ ఎంపీటీసీగా గెలుపొందిన ఆయన ఎంపీపీగా సేవలందించారు. మండల పరిషత్ సభ్యుడిగా ఉన్న కాలంలో ఇబ్రహీంపట్నం మండలానికి అధిక నిధులు తీసుకురావడం, గ్రామాలను అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లడంలో ఆయన ముద్ర కనపడింది. మంచాల మండల జెడ్పీటీసీగా నిరంజన్‌రెడ్డి భార్య నిత్య సేవలందిస్తున్నారు. మారుమూల ప్రాంతమైన మంచాల మండలాన్ని అభివృద్ధిలో ముందుంచేందుకు స్థానిక లీడర్లతో కలిసి ఎంతో కృషి చేస్తున్నారు. తాజాగా ఆదిభట్ల మున్సిపల్ చైర్మన్‌గా నిరంజన్‌రెడ్డి బాధ్యతలు స్వీకరించడంతో స్థానిక ప్రజలు ఎంతో సంతృప్తిగా ఉన్నారు. నిరంజన్‌రెడ్డి ముఖ్యంగా ఆదిభట్ల, కొంగరకలాన్ వంటి పెద్ద గ్రామాలు అభివృద్ధిలో దూసుకెళ్లడం ఖాయంగా కనబడుతోందని అంటున్నారు.



**మర్రి నిరంజన్‌రెడ్డి ఈ పేరు వింటే.. ఇబ్రహీంపట్నం ప్రాంతంలో అలుపెరుగని ఓ పోరాట యోధుడు, అనుకున్నది సాదించేవరకు విశ్రమించని ఓ నాయకుడు గుర్తొస్తాడు. ఎమ్మెల్యే టికెట్ తృటిలో చేజారినా... ఆదిభట్ల మున్సిపల్ పీఠం కోసం ఆయన చేసిన పోరాటం అందరికీ గుర్తుంటుంది. ఎన్ని అవాంతరాలు ఎదురైనా... సొంత పార్టీ లీడర్లే అడ్డుకుంటున్నా... మొక్కవోని ధైర్యంతో, రాజకీయ చతురతతో చైర్మన్ పీఠాన్ని దక్కించుకున్నారు నిరంజన్‌రెడ్డి. ఆదిభట్లలోని మధ్యతరగతి కుటుంబంలో పుట్టి... రాష్ట్రస్థాయిలో తనకంటూ ప్రత్యేక చరిష్మాతో ఎదిగి నేడు 48వ పుట్టినరోజు జరుపుకుతున్న సందర్భంగా ప్రత్యేక అభినందనలతో విశాలభారతి స్పెషల్ స్టోరీ.**

**- హైదరాబాద్, విశాలభారతి**



ఆదిభట్ల మున్సిపల్ చైర్మన్‌గా బాధ్యతలు స్వీకరించి, టీ.పీసీసీ సభ్యులు, సీనియర్ నాయకుడు మర్రి నిరంజన్‌రెడ్డి రాష్ట్ర స్థాయి చర్చనీయాంశమైన నాయకుడిగా నిలిచారు. ఆదిభట్ల చైర్మన్ ఎన్నిక నిరంజన్‌రెడ్డి ప్రమాణ స్వీకారంతో సుఖాంతమైంది. నిరంజన్‌రెడ్డికి మెజార్టీ సభ్యులు మద్దతు తెలపడంతో ఎన్నిక ఏకగ్రీవమైపోయింది. చైర్మన్ గిరి కోసం ఐదేళ్ల నుంచి నిరంజన్‌రెడ్డి చేయని పోరాటం లేదు. కాంగ్రెస్‌లోని రాష్ట్రస్థాయి నాయకులంతా నిరంజన్‌రెడ్డివైపే మొగ్గు చూపడంతో ఆయన ఎన్నిక లాంఛనమే అయినా... ప్రమాణస్వీకారం వరకూ ఉత్కంఠ కొనసాగుతూనే వచ్చింది. గత చైర్ పర్సన్ ఆర్థిక ప్రవీణ్‌గౌడ్‌పై అవిశ్వాస తీర్మానం పెట్టినప్పటి నుంచి కౌన్సిలర్లందరినీ ఏకతాటికపైకి తీసుకురావడంలో, వారు జారిపోకుండా కాపాడుకోవడంలో నిరంజన్‌రెడ్డి సఫలీకృతుడయ్యారు. అవిశ్వాసంలో నెగ్గినా.. కోర్టు వ్యవహారాలతో కొంత ఆలస్యమైందే తప్ప... ఆయన ఎన్నికను ఆపలేకపోయారు. ఆయన చూపిన రాజకీయ తెగువ నిరంజన్‌రెడ్డే చైర్మన్ పీఠానికి అర్హుడు అనే స్థాయికి అటు ప్రజల్లో, ఇటు నాయకుల్లో బలంగా నాటుకుపోయింది. ఎట్టకేలకు చైర్మన్ పీఠాన్ని దక్కించుకొని, అనుకున్నది సాధించిన నిరంజన్‌రెడ్డికి అందరి మన్ననలు పొందుతున్నారు.



### 'మంత్రి కోమటిరెడ్డి సన్నిహితుడిగా ముద్ర'

మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డికి మర్రి నిరంజన్‌రెడ్డి అత్యంత సన్నిహితుడిగా పేరుతెచ్చుకున్నారు. ఆయన సాన్నిహిత్యంతోనే ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే టికెట్ కోసం ఆయన విశ్వప్రయత్నం చేశారు. ఉదయ్‌పూర్ డిక్లరేషన్ ప్రకారం యువతకే టికెట్ ఇవ్వాలని నిరంజన్‌రెడ్డి పట్టుబట్టి కూర్చుకున్నారు. చివరి నిమిషం వరకు పట్టువిడవకుండా పోరాడారు. చివరకు సీనియర్ లీడర్ అయిన మల్‌రెడ్డి రంగారెడ్డికి అధిష్ఠానం టికెట్ కేటాయించడంతో, పార్టీ నిబంధనలకు కట్టుబడి రంగారెడ్డికి మద్దతు తెలిపారు. ఆయన విజయానికి నిరంజన్‌రెడ్డి శాయశక్తులా కృషి చేశారు. ముఖ్యంగా మంచాల మండలంలోని అన్ని తండాలు, గ్రామాలను ఏకతాటిపైకి తెచ్చి ఆ మండలం నుంచి కాంగ్రెస్‌కు మెజార్టీ అందించడంలో నిరంజన్‌రెడ్డిదే ముఖ్యపాత్ర.



### 'కలిసి వచ్చిన రాష్ట్ర స్థాయి పరిచయాలు'

మర్రి నిరంజన్‌రెడ్డికి పీసీసీ సభ్యుడిగా కాంగ్రెస్ అధిష్ఠానం నియమించింది. ఆయనకు అప్పటికే రాష్ట్రస్థాయిలో మంచి పలుకుబడి, అగ్ర నేతలతో పరిచయాలున్నాయి. ఇది నిరంజన్‌రెడ్డికి కలిసి వచ్చే అంశంగా మారింది. అగ్రనేతల ప్రోత్సాహం, అండదండలతో నియోజకవర్గానికి, ఆదిభట్ల మున్సిపాలిటీకీ అధిక నిధులు తెచ్చే అవకాశం ఉందంటున్నారు. ఇప్పటికే రాష్ట్రస్థాయిలో గుర్తింపు సాదించిన ఆదిభట్ల మున్సిపాలిటీకి మరిన్ని కంపెనీలు వచ్చే అవకాశం ఉందని, ఈ ప్రాంత యువతకు మరిన్ని ఉద్యోగాలు వచ్చే సూచనలు కనబడుతున్నాయని అంటున్నారు.



## నిరంజన్ వెంట యువజనం

ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలోని యువతలో నిరంజన్‌రెడ్డికి ఉన్నంత క్రేజ్ మరే నాయకుడికి లేదన్నది అందరూ అంగీకరించే విషయం. ముఖ్యంగా ఎంఎన్ఆర్ యువసేన పేరుతో ప్రతి ఏడాది నియోజకవర్గస్థాయిలో నిర్వహించే క్రికెట్ టోర్నమెంట్ ఎంతో పేరు సంపాదించింది. ఎంఎన్ఆర్ టోర్నమెంట్‌తో నిర్వహించే క్రీడాపోటీలు ఆయనకు యువతలో ఎంతో గుర్తింపును తీసుకువచ్చాయి. జాతీయస్థాయి క్రీడాకారులను సైతం ఆకట్టుకునేలా ఈ పోటీలను నిర్వహిస్తుంటారు. దీంతో ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలోని ప్రతి గ్రామంలో ఆయన అనుచర, అభిమాన గణం పెరుగుతూనే ఉంది. ఇక సామాజిక కార్యక్రమాల్లోనూ ఆయన చూపే ప్రాధాన్యత, కార్యం ఏదైనా, అవసరం ఎక్కడున్నా నిరంజన్ రెడ్డి ఉన్నారనే భరోసా స్థానికుల్లో నిలిచిపోయేలా చేసింది. ఎమ్మెన్నార్ ఆధ్వర్యంలో 2016 నుంచి ఫౌండేషన్ ద్వారా ఇప్పటికీ పేద విద్యార్థులకు పుస్తకాలు నోట్ బుక్స్ పంపిణీ చేస్తూ ఉన్నారు. ఇకపై సామాజిక సేవ కార్యక్రమాలను మరింత మందికి చేరువ అయ్యేలా ఉంటాయని సన్నిహితులు చెబుతున్నారు.